
# అంచనా

అర్చన



ఆదివారం,
బద్ధకంగా ఆఫీసు నుండి వచ్చి భోంచేసే సరికి టైమ్ 2.30 అయింది. టెలిఫోను రిసీవర్ ప్రక్కన పెట్టి రిలీఫ్‌గా ప్రక్క మీద నడుం వాల్చాను. నా వకీలు వృత్తికి సమయ నిబంధనలు లేవు అనడం కంటే వచ్చే క్లయింట్సుకు ఎపుడు రావాలి, ముందుస్తుగా అప్పాయింట్‌మెంట్ తీసుకుని రావాలి అన్న విషయాలు తెలియవనడం సబబేమో!

రేడియోలో ఏవో వీనులకు విందు కలిగించే మధుర గీతాలు వస్తున్నాయి. ఒకసారి అప్రయత్నంగా టెలిఫోనుకేసి చూశాను. ప్రక్కనే పెట్టి ఉంది. "హమ్మయ్య" అని నిద్రావస్థలోకి జారుతుంటే కాలింగ్ బెల్ మ్రోగింది. అమ్మ వసారాలో ఉందనుకుంటా వెళ్ళి తలుపు తీసింది. "నేనండీ, చలపతిని" అని కంఠం వినిపిస్తోంది. బహుశా అమ్మ గుర్తుపట్టలేదేమో, "మీకెవరు కావాలి?" అన్న ప్రశ్నలతో ఆ అపరిచితుడ్ని గాబరా పెట్టేసే ప్రయత్నంలో ఉండగా నాన్నగారొచ్చి "ఏరా చలపతి ఎలావున్నావు? నిన్ను చూసి ఎన్నాళ్లయిందీ" బాగా చిక్కిపోయావు. మీ బాబేనా ప్రక్కనున్నది? ఏం చదువుతున్నాడు?" అని ప్రశ్నల వర్షం కురిపించేశారు. "ఏం చెప్పమంటావురా మూర్తి, నిన్ను చూడాలని అనిపించిందిరా నేరుగా బాపట్ల నుంచి. వచ్చేశాను" అని తొణక్కుండా చెప్పాడా క్రొత్త వ్యక్తి. నేను నిద్ర లేచి రావడం, నాన్నగారు ఆ కొత్తవ్యక్తిని నాకూ, అమ్మకీ పరిచయం చెయ్యడం ఒక్కసారిగా జరిగిపోయాయి. నిజం చెప్పొద్దూ నాకా కొత్త వ్యక్తిని తిట్టాలని కాదు, కొట్టాలనిపించింది. నా ఏకాంతానికి భంగం కలిగితే నేను భరించలేను.

ఇంటిలోకి అడుగుపెట్టడంతోనే ఇరవై ఏళ్ళ పరిచయస్తుడిలా ఆప్యాయంగా పలకరించి "గుర్తున్నానా నీకు? చిన్నప్పుడు మిరపకాయ తినిపించానయ్యా, మరిచిపోయావా?" అని పలకరించాడు. నాకు గుర్తు రాలేదు సరికదా చికాకు ఎక్కువై విసుగుని ప్రస్ఫుటంగా కనబరిచాను. బహుశా బాడీ లాంగ్వేజ్ అర్థమయిందేమో! వివరణ ఇచ్చాడా కొత్త వ్యక్తి "మీ నాన్న నాకు కలలోకొచ్చాడయ్యా, చూసి చాలా కాలమయిందేమో ఉండలేక మాబాబుతో వచ్చేశాను. మా బాబుకి కూడా మూడు రోజులు శెలవులు కలిశాయి. వాడికి కూడా ఊరు చూపించినట్లు ఉంటుందని వచ్చేశాను" అన్నాడు. నా మూడ్ ఇంకా సెట్ కాలేదు.

'చూడాలని అనిపించిందిట, అమాంతంగా వచ్చేశాడట. ఎవ్వడికి చెప్తాడు ఈ కథలు. ఏ ఆసుపత్రి పని మీద వచ్చాడో! ఏ యూనివర్సిటీ పనిమీద వచ్చాడో!' వంటి ఆలోచనలతో నా మనసు పలు దిశలు దారితీసింది. నాకు నేనే సంతోషించాను. నాకు మాటలలోని అర్థాలు, మనసులోని మాటలు చదవగల శక్తి ఉన్నందుకు బహుశా నా వకీలు వృత్తిలో రాణించడానికి కావలసిన ప్రతిభ ఈ కారణంగానే నాకుందని నాకు నేనే గర్వపడ్డాను.

నాన్నగారన్నారు "భోంచేశావా చలపతీ నేనూ ఇపుడే వచ్చాను. కలిసి భోంచేద్దాం" అని డైనింగ్ హాల్‌కేసి నేరుగా నడిచారు. ఆ క్రొత్త వ్యక్తి వాలకం



## మూడుకోట్లు

ఇటీవల కాలంలో ఐస్ కెరీర్‌లో కొన్ని ముందు వెనుకలు ఎదురైనా మళ్ళీ ఐస్ మార్కెట్‌లో పుంజుకునేందుకు తెగ తాపత్రయపడుతోంది.

ఒకప్రక్క హృతిక్, మరోప్రక్క షారూఖ్, ఇంకా సన్నీ, అమీర్‌లకు లైనేస్తోంది.

ఇంతకీ ఆమె డిమాండ్ చేస్తున్న రెమ్యూనిరేషన్ ఎంతో తెలుసా? ముచ్చటగా *మూడుకోట్లే!*

*(అదీ అసలు కథ)*

నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది.

"మా వాడికి మాత్రం అవకాయ ఉండాలిరా మూర్తీ, మీ ఆవిడకి చెప్పే...!" అని బాత్‌రూమ్‌లోకి ఉడాయించాడు. చలపతి భోజనాల సమయంలో నాన్నగార్ని నొప్పించడం ఇష్టంలేక వాళ్ల దగ్గరే కూర్చున్నాను. చలపతి పొట్టిగా ఉన్నా, చాలా చలాకీగా ఉన్నాడు. అతను మాట్లాడుతుంటే ఉత్సాహం పెల్లుబుకుతోంది. ప్రతి చిన్న విషయాన్ని యాక్షను చేసి చెప్తున్నాడేమో సన్నివేశాలు కళ్లకు కట్టినట్లున్నాయి. అతనికి అన్ని రంగాలలోనూ సమగ్రమైన అవగాహన ఉన్నట్లు అనిపించింది. ఆవకాయ నుంచి అణుబాంబు వరకు మాటలతో సమయం తెలీకుండా చేశాడు. నిజం చెప్పొద్దూ అతను మాటలాడుతుంటే నాకు చాలా వెల్తిగా అనిపించింది. నాకు ఆ విషయాలన్నీ కొత్తవి కావడం వలనేమో! ఇతనికి కొంపతీసి లా విషయంలో కూడా అవగాహన వుందేమో అని నాకు అనిపించినంతలోనే "అవునయ్యా వకీలుగారు నాకొక సందేహం నాకు చట్టం తెలియక అతిక్రమించాను అంటే కోర్టులు ఒప్పుకోవుగదా, మరి క్రింద కోర్టులో తీర్పులో లా పరంగా లోపాలుంటే పై కోర్టు ఆపై సుప్రీం కోర్టు ఆ లోపాలను సరిదిద్దుతోందే! మరి సామాన్యుడికి లా తెల్సి తీరాలి జడ్జీలకు తెలియకపోయినా అని చెబుతోందా మీ శాస్త్రం" అని సూటిగా అడిగే సరికి నా నిద్రమత్తు కాస్తా వదిలిపోయింది.

ఏమిటీ వింత వ్యక్తి? ఏమిటీ పరిశీలనా శక్తి నా పదిహేను ఏళ్ల అనుభవంలో నాకెందుకు తట్టలేదబ్బా ఈ విషయం? అని ఆత్మ విమర్శలో కెళ్లిపోయా ఒక్కసారి.

"ఇంటిలో ఎలా గుడుపుతున్నావురా చలపతీ" అని నాన్నగారడిగిన ప్రశ్నకు

"ఏముంది, ఉద్యోగం మానేశాను కదా బోలెడంత తీరిక, బాబుకి స్నానం చేయించి, టిఫిన్ చేసి, పాఠాలు చదివించి స్కూలులో దింపివస్తాను.

మధ్యాహ్నం క్యారేజ్ పట్టుకుని వెళ్తా, సాయంత్రం ఒక అరగంట బాబుతో షికారు. మళ్ళీ రాత్రి బాబుని చదివించడం" ఇలా టైమ్ టేబుల్ గుక్కతిప్పకుండా వివరించాడు చలపతి.

నాకొక్కసారి కోపం, అసహ్యం కలిగాయి. ఉద్యోగం వదిలేసి పందికొక్కుల్లా ఇంట్లో కాలాన్ని వృధా చేస్తున్నాడన్న మాట! అందుకేనేమో మన దేశం ఇలా ఉందనుకున్నా మనసులో. నా ఫీలింగ్స్ గమనించారేమో నాన్నగారు, సర్ది చెప్పే ప్రయత్నంలో... "వీళ్ళావిడకి బాగా సుస్తీ చేసింది. పాపం చలపతి ఉద్యోగం మానేశాడు. ఆవిడిని చూసుకోవడానికి, కానీ పాపం ఆవిడ దక్కలేదు"

నాకు మాత్రం ఆవిడ అనారోగ్యానికి ఇతను ఉద్యోగం మానటానికి ఉన్న సంబంధం అర్థంకాలేదు.

వట్టి సోమరి పోతులా ఉన్నాడనుకున్నా. చలపతి నేననుకున్నంత పనీ చేశాడు. మూడు రోజులు మా ఇంటిలో వుండడమే కాకుండా నాకన్నా ఫ్రీగా, నిర్మొహమాటంగా వాళ్ళ బాబుతో గడిపాడు. నాన్నగారు అతనితో చనువుగా ఉండటం వలన నేను నా అయిష్టాన్ని తెలియచేయలేకపోయా.

మూడవరోజు ఉదయం ఆఫీసులోకి ప్రత్యక్షం అయి "వకీలుగారూ సింహాచలానికి ఏ బస్సులు వెళ్తాయి అని అడిగితే నాకు నవ్వొచ్చింది. కాస్త గర్వంగా చెప్పాను. "నేను సిటీ బస్సు ఎక్కి పదిహేను సంవత్సరాలయింది" అని. నా కనిపించింది 'పిసినారి కాకపోతే ఆటోలో పోవచ్చు గదా! ఆ పసివాడ్ని కూడా ఎండలో తిప్పుతాడా?... ఒహో ఉద్యోగం లేదుగా, డబ్బులేదేమో! మరి డబ్బు లేకపోతే ఈ తిరుగుళ్ళు దేనికి! కొంపతీసి నా కారులో దింపమనడు కదా!' అని నా ప్రత్యేకమయిన ఆలోచనల్లోకి వెళ్ళిపోయా.

సింహాచలం దర్శించి ప్రసాదం ఇచ్చి చాలా ఉత్సాహంగా "వకీలుగారు మరి సింహాచలం ఇ.ఓ. నా చిన్ననాటి స్నేహితుడయ్యా. మీ నాన్నంత క్లోజ్ నాకు. నువ్వెప్పుడు వెళ్లినా నాపేరు చెప్పొచ్చు."

ఓహో! ఈ మూడు రోజుల బసకి నాకొక చిన్నమాట సాయమేమో అనుకున్నాను. మనని ఇబ్బంది పెట్టినట్టే ఆ ఇ.ఓ.ని కూడా ఇబ్బంది పెట్టి వుంటాడు అని లోలోన విసుక్కున్నాను.

ఆరోజు సాయంత్రం నేను కోర్టు నుంచి వచ్చే సరికి విస్మయం కలిగించే దృశ్యాన్ని చూశాను. చలపతి, వాళ్ల బాబు, ప్రక్కింటి చంటిగాడు ఏవో చిన్న పిల్లలాటలు ఆడుకుంటున్నారు. చలపతి వాళ్ళతో బాటే పిల్లవాడిలా కలిసిపోవటం. అదేంటో ఆ పిల్లలు కూడా అంత పెద్దవాడిని పిల్లాడిగా భ్రమించి ఆసక్తిగా ఆడుకోవడం నాకు విసుగుని, విచిత్రాన్ని కలిగించింది.

ఈసారి ఆగలేక చికాకు చూపిస్తూ "ఏంటండీ చలపతిగారూ మీరూ మరీ చిన్న పిల్లాడిలా!..." పూర్తి చేసేలోపే అందుకున్నాడు చలపతి "వకీలుగారు మీ చిన్నతనం గుర్తుందా మీకు?"

"ఉంది"

"మరి చిన్నతనం ఆనందంగా గడిపారా?"

"అవును!"



## షాక్ లేడీ

"లైఫ్ స్మూత్‌గా సాఫ్ట్‌గా వుంటే ఏం థ్రిల్లింగ్ వుంటుంది చెప్పండి. ఏదో ఒక షాక్ వుండాలి నేను ఫ్రెండ్స్‌తో మాట్లాడినా, పోట్లాడినా ఏదో ఒక షాక్ ఇస్తూనే వుంటాను. అందుకే నాకు క్లోజ్‌గా వున్న వాళ్ళు షాక్‌లేడీ అంటుంటారు" అంటోంది మనీషా.

*(షాక్ తనకే కొడితే!?)*

"మరి మీరిప్పుడు అంత ఆనందంగా ఉన్నారా?"

ఏమిటిది ముద్దాయిని క్రాస్ చేసినట్లు అనుకున్నా, చెప్పుకుపోయాడు చలపతి.

"వకీలుగారు సాధారణంగా మనం పెద్దవుతున్న కొద్దీ స్వచ్ఛమైన ఆనందానికి, హాయికి దూరమయ్యే నడవడిని ఎన్నుకుంటాం. దీని వలన చిన్న తనంలో మనకి గడిచిన మధుర క్షణాలు పెద్దయ్యాక తిరిగిరావు. పెద్దయ్యాక కూడా చిన్న పిల్లాడిలా ఆనందంగా, హాయిగా ఉండగలిగితే దానిని. మించిన స్వర్గం లేదేమో...! ఒప్పుకోరా మీరు?" సూటిగా అడిగాడు. మరోసారి నేను అతని ముందు ఇబ్బందిగా ఫీలయ్యాను.

మూడు రోజులనంతరం చలపతి అతని కొడుకూ నాకు మరీ మరీ ధన్యవాదాలు చెప్పి "మా ఇంటిలో మా వాళ్లతో గడిపినట్టుంది చాలా సంతోషం. నువ్వు, మీ అమ్మగారూ, నాన్నగారూ, బాపట్ల వచ్చి మా ఆతిథ్యం స్వీకరించాలి" అని ఆప్యాయంగా చెప్పాడు. లేని నవ్వు తెచ్చి పెట్టుకున్నాన్నేను. అతను వెళ్లిపోతున్నాడన్న వార్త నాకు కించిత్తు ఆనందాన్ని కలిగించింది. అదే ఆనందాన్ని పైకి కనబరిచి....

"తప్పక వస్తాం. ఈ మూడు రోజులలో ముప్పై ఏళ్ళ అనుబంధం ఏర్పడినట్లుంది" అన్నా నేను ఓవర్‌యాక్షన్ చేశానేమో! చలపతి వెళ్ళిపోయిన తరువాత మాకొక ఉత్తరం వచ్చింది. అందులో నాకు ప్రత్యేకమయిన పొగడ్తలున్నాయి.

ఓహో ఇది వ్రాత సాయమేమో అనుకున్నానేను.

ఒక మూడు మాసాల తరువాత బుజ్జి మావయ్య పిల్లలు, నాన్నగారూ, అమ్మా, నేనూ కలిసి సింహాచలం వెళ్ళాం. నాన్నగారు తిన్నగా వెళ్ళి ఇ.ఓ.ని పరిచయం చేసుకున్నారు చలపతి స్నేహితుడిగా. సాధరమైన స్వాగతం లభించింది మాకు. ప్రత్యేకమైన దర్శనం ఏర్పాటు చేశారు ఇ.ఓగారు. ఇ.ఓ., నాన్నగారు చలపతి గురించి ఒక గంట సేపు మాట్లాడుకుని పొగడ్తలతో ముంచేశారు.

చెప్తున్నారు ఇ.ఓ.

"వాడు మండుటెండలో బస్సుమీద వచ్చి దేవుడి దర్శనం చేసుకుని రెండు లక్షల రూపాయలు విరాళం ఇచ్చాడండీ.

బాపట్లలోనండీ! మరి వాళ్ళ పిల్లాడు చదివే స్కూల్‌కి మూడు లక్షలు విరాళం ఇచ్చాడు!

భార్యకెంత సేవ చేశాడండీ? సుమారు రెండేళ్ళు భార్యకి నిర్విరామంగా సేవ చేశాడు. భార్యని చూసుకోవడం గురించి ఉద్యోగం రాజీనామా ఇచ్చాడు కదండీ.

ఈ రోజుల్లో భార్యపోయిన మొదటి సంవత్సరంలోనే పిల్లల నెపంతో పెళ్లి చేసుకునే తండ్రులుండగా, తనే స్వయంగా, పిల్లాడికి వంటచేసి పెట్టి, ఆడించి, చదువు చెప్పటం గొప్ప విషయం కాదుటండీ. మీరు గమనించారా మూర్తిగారూ ఆ పిల్లాడిలో తల్లి లేని లోటు అంటూ కనపడదు."

చెప్పుకుపోతున్నారు ఇ.ఓ.గారు.

నాకు మాత్రం కళ్ళు బైర్లు కమ్మాయి. నా మీద నాకే రోత, జుగుప్స, అసహ్యం ఒక్కసారిగా కలిగాయి. ఏమిటి నా ఆలోచనలు

ఏమిటి నా కుటిల స్వభావం.

ఎవరు పిసినారి? చలపతా? నేనా? ఎవరిది విచిత్రమైన ధోరణి? నాదా చలపతిదా. చలపతికున్నది సహజమైన నడవడి. మరినాదీ? పైనొకలా, లోపలొకలా! అంత ఉన్నతమైన సున్నితమైన మనిషిని ఎంత తేలిగ్గా, తక్కువగా అంచనా వేశాను. ఒక్కసారి చలపతి మాటలు నా చెవిలో గింగురుమన్నాయి.

"కలలో కనబడ్డాడయ్యా మీ నాన్న. చూడాలని వచ్చేశాను..."

ఎంత ఉన్నతమైన స్వభావం. చలపతికి నా మనోగతం తెల్సివుంటే....

# పాఠకుల కోసం ప్రత్యేక శీర్షికలు

ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికలో పాఠకులు పాల్గొనడానికి అవకాశం కల్పించే కొన్ని ప్రత్యేకమైన శీర్షికలను ప్రచురిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

ఈ క్రింద పేర్కొన్న శీర్షికలలో దేనిని గురించైనా పాఠకులు తమ అనుభవాలను అరఠావు పేజీకి మించకుండా వ్రాసి పంపవచ్చును. మాకు అందిన రచనలలో ప్రచురణ యోగ్యంగా వున్నవాటిని స్వీకరించి, పంపినవారి ఫోటో చిరునామాలతో ప్రచురిస్తాము. ప్రచురించిన ప్రతి రచనకు పారితోషికం అందజేస్తాము.

## శీర్షికలు:

1. మరపురాని సంఘటన.
2. మోసపోయిన సందర్భం.
3. కథకాని కథ. (మీ అనుభవంలోని విచిత్రమైన వింత సంఘటన)
4. టెలివిజన్‌లో మీరు చూస్తున్న సీరియల్స్‌పై మీ అభిప్రాయాలు.
5. మీ ప్రాంతంలో ఏం జరుగుతోంది/జరగడంలేదు.
6. నేను చూసిన మొదటి సినిమా.
7. నాకు నచ్చిన ఉద్యోగం/వృత్తి/వ్యాపారం.
8. మా వారితో/ఆవిడతో తొలి పరిచయం.
9. మా ఇంట్లో "చిచ్చర పిడుగు" మీ ఇంట్లో పిల్లలతో జరిగిన మరువలేని అద్భుతమైన అనుభవం.

**మీ రచనలను - సంపాదకుడు, ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రిక, పోస్ట్ బ్యాగ్ నెం.399, మైలాపూర్, చెన్నయ్- 600 004. చిరునామాకు పంపగోరుతున్నాము.**

- సంపాదకుడు